దుర్కిలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి, పోచారం శంభు రెడ్డి

కామారెడ్డిలోని శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

కామారెడ్డిలోని శివకేశవ ఆలయంలో భక్తుల పూజలు

మద్దికుంటలో రథోత్సవం..

అడ్లూర్ ఎల్లారెడ్డిలో శివ పార్వతుల కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

# భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి

- శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు
- ఓం నమఃశివాయ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు
- పూజల అనంతరం ఉపవాసదీక్షలు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, మార్చి 8 : జిల్లావ్యాప్తంగా మహాశివరాత్రి పర్వదినాన్ని ప్రజలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. జిల్లాలోని శివాలయాలు వేకువజాము నుంచే భక్తులతో కిటకిటలాడాయి. శివయ్య దర్శనం కోసం ఆలయాల ఎదుట భక్తులు క్యూ కట్టారు. అభిషేకాలు, పూజలు చేసి ఉపవాసదీక్షలు చేపట్టారు. శివలింగాలకు భక్తులు పూజలు చేశారు. పలు ఆలయాల్లో వేదపండితుల ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణం చేపట్టారు. ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు. నస్రుల్లాబాద్ మండలంలోని దుర్కి సోమలింగేశ్వర ఆలయంలో శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, సతీమణి పుష్ప, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. మద్దికుంటలోని బుగ్గరామేశ్వరాలయంలో నిర్వహించిన శివ పార్వతుల కల్యాణం తదితర పూజా కార్యక్రమాల్లో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎల్లారెడ్డిలోని నీలకంఠేశ్వరాలయంలో ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు పూజలు చేశారు. నాగిరెడ్డిపేట మండలంలోని తాండూర్ త్రిలింగేశ్వరాలయంలో నిర్వహించిన పూజల్లో కలెక్టర్ జితేశ్ వీ పాటిల్, ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు పాల్గొన్నారు.

త్రిలింగేశ్వర ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్, ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు

పెద్దకొడప్‌గల్‌లోని పాపహరేశ్వరాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

క్యాసంపల్లిలోని శివాలయంలో.

దోమకొండలోని శివరాం మందిర్‌లో..

భిక్కనూరులో సిద్ధరామేశ్వర స్వామి ఆలయం, మాచారెడ్డి మండలం బండరామేశ్వర్‌పల్లిలో బారులుతీరిన భక్తులు

పిట్లం రామేశ్వరాలయంలో భక్తుల సందడి

నిజాంసాగర్‌లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మద్నూర్‌లో యజ్ఞం నిర్వహిస్తున్న భక్తులు

సంగం సంగమేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

బీర్కూర్ జోడు లింగేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

బిచ్కుందలో దర్శనానికి బారులు తీరిన భక్తులు

## భర్తను చంపిన భార్య

డోంగ్లీ, మార్చి 8: వేధింపులు తాళలేక ఓ మహిళ భర్తను హత్య చేసింది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. డోంగ్లీ దళితవాడకు చెందిన మష్జాజీ(45)కి భార్యతో కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఆయన వేధింపులు ఎక్కువ కావడంతో భరించలేని భార్య మాలన్ బాయి తన ఇద్దరు మేనళ్లులు, మరో వ్యక్తితో కలిసి గురువారం హత్య చేశారు. విషయం తెలుసుకున్న బాన్సువాడ రూరల్ సీఐ సత్యనారాయణ ఘటనా స్థలాన్ని శుక్రవారం పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని స్టేషన్ ఇన్‌చార్జి ఎస్.సాయిలు తెలిపారు.

## ఆటో, లారీ ఢీ : ఒకరు మృతి

మద్నూర్, మార్చి 8: మండలంలోని సోనాలా గ్రామం వద్ద ఆటోను లారీ ఢీకొనడంతో ఆటోలో ప్రయణిస్తున్న లింబూర్ గ్రామానికి చెందిన చందు(28) మృతిచెందాడు. హెడ్‌కానిస్టేబుల్ సాయన్న తెలిపిన వివరాల ప్రకారం.. మద్నూర్ నుంచి లింబూర్ వెళ్తున్న ఆటోను ఎదురుగా వస్తున్న లారీ ఢీకొన్నది. ఈ ప్రమాదంలో చందు మృతిచెందాడు. అతడికి భార్య ఉన్నదని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## సేవాలాల్ దీక్షలు ప్రారంభం

ఎల్లారెడ్డి, మార్చి 8: మండలంలోని సోమరేగడి తండాలో పలువురు గిరిజనులు శుక్రవారం సేవాలాల్ దీక్షలను స్వీకరించారు. 41రోజులపాటు దీక్షలో పాల్గొని మహారాష్ట్రలోని సేవాఘడ్‌కు వెళ్లి మాల వితరణ చేస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా సేవాలాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్
WANTED
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# ఘనంగా మహిళాదినోత్సవ వేడుకలు

మహిళా కానిస్టేబుళ్లను సన్మానిస్తున్న పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి

నిజాంసాగర్‌లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఏపీఎం రాంనారాయణగౌడ్

కామారెడ్డి/నిజాంసాగర్/పిట్లం/కామారెడ్డి రూరల్/బాన్సువాడ, మార్చి 8 : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కామారెడ్డిలోని పట్టణ పోలీసు స్టేషన్‌లో మహిళా సిబ్బందిని పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి శాలువా, మెమెంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎస్సైలు శ్రీరామ్, ఇంద్రసేనారెడ్డి, అనిల్, ఏఎస్సై రాజు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కామారెడ్డి శివారులోని వృద్ధాశ్రమంలో మహిళా దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమ నిర్వాహకురాలు శారద, సహాయకురాలు లక్ష్మిని శుక్రవారం శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సత్యం, కార్యదర్శి రాజ నర్సింహారెడ్డి, కోశాధికారి సుధాకర్, సబ్బని కృష్ణహరి, మర్కంటి కృష్ణమూర్తి, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. దివ్యాంగురాలైన వ్యాపారం చేసుకుంటున్న బానాల వజ్రవ్వ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు రంగ్యానాయక్, సబ్ కమిటీ వైస్ చైర్మన్ నితీశ్‌రెడ్డి, స్వామి, రాజు పాల్గొన్నారు. బాన్సువాడ పోలీస్ స్టేషన్‌లో మహిళా ఉద్యోగులను పట్టణ సీఐ కృష్ణ సన్మానించారు. నిజాంసాగర్‌లోని ఐకేపీ కార్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఓటు హక్కు విలువ తెలిపేలా ముగ్గులు, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. విజేతలకు ఏపీఎం రాంనారాయణగౌడ్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సీసీలు, సీఏలు, మహిళలు పాల్గొన్నారు. పిట్లం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పిట్లం అధ్యక్షుడు కిషన్, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, సభ్యులు వేణుగోపాల్, లక్ష్మీనారాయణ, సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పిట్లంలో పారిశుద్ధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు జయప్రదీప్, మల్లికార్జున్

నిజాంసాగర్, మార్చి 8: నిజాంసాగర్‌లోని ప్రభుత్వ పాఠశాల నుంచి దవాఖానకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను జడ్పీటీసీ జయప్రదీప్, మాజీ వైస్ ఎంపీపీ మల్లికార్జున్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు ప్రజాపండరి, శ్రీనివాస్, లక్ష్మణ్‌దాస్, గోపి, రాము రాథోడ్, మునీ ర్ చావూస్, అజహర్, దస్తయ్య, ధీర్, జమీల్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

**కాకులగుట్ట తండాలో..**

మాచారెడ్డి, మార్చి 8 : మండలంలోని కాకుల గుట్ట తండా గ్రామంలో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నౌసీలాల్ నాయక్ శుక్రవారం ప్రారంభించారు. పనులకు రూ.10 లక్షలు కేటాయించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీసెల్ మండలాధ్యక్షుడు శంకర్‌నాయక్, తిరుపతినాయక్, రవీందర్‌నాయక్, బన్సీలాల్, ప్రవీణ్, మోహన్, రాములు, జాంలి, భూలి తదితరులు పాల్గొన్నారు.

**తాండూర్‌లో మహామండపం..**

ఎల్లారెడ్డి, మార్చి 8: తాండూర్ త్రిలింగేశ్వరాలయ ప్రాంగణంలో నిర్మించిన మహామండపాన్ని దాత ఏలేటి సురేశ్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. రూ.18లక్షల వ్యయంతో మహా మండపాన్ని నిర్మించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దత్తు, భక్తులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

**జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు**

ప్రహరీ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

పెద్ద కొడప్‌గల్, మార్చి 8: జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు అన్నారు. పెద్దకొడప్‌గల్‌లోని జడ్పీహెచ్ఎస్, మండల పరిషత్ పాఠశాలల్లో నిర్మించే ప్రహరీల పనులను ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. పాఠశాలల్లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ప్రహరీ, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. పనులను నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మాజీ సర్పం చ్ నాగిరెడ్డి, నాయకులు మోహన్, హన్మాండ్లు, శ్యామప్ప, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

బాన్సువాడ టౌన్, మార్చి 8: మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని దళిత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బాన్సువాడలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వచ్చే నెలలో అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రాం, జ్యోతిబా పూలే జయంతి ఉత్సవాలను బాన్సువాడలో ఘనంగా నిర్వహించాలన్నారు. దళిత సంఘాల నాయకులు సంతోష్, పాండురంగం, గంగారాం, మైసయ్య, సాయిలు, ప్రశాంత్, బాలరాజ్, రమేశ్, సురేశ్, హన్మాండ్లు, అశోక్, మహేశ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన స్వప్నలోక్ సభ్యులు

ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డిని కలిసిన స్వప్నలోక్ అసోసియేషన్ సభ్యులు

కామారెడ్డి, మార్చి 8 : పట్టణం పరిధిలోని దేవునిపల్లిలో ఉన్న స్వప్నలోక్ అసోసియేషన్ కాలనీ వాసులు శుక్రవారం మహాశివరాత్రిని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఇటీవల స్వప్నలోక్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నామని, కాలనీ అభివృద్ధి కోసం సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్, ఉపాధ్యక్షుడు రాజు, కార్యదర్శి దశరథ్, కోశాధికారి మారుతీరావు, కార్యవర్గ సభ్యులు రమేశ్, సర్దార్‌రెడ్డి, స్వామి, సత్యనారాయణ, డాక్టర్ హరీశ్ గౌడ్, వెంకటేశ్వర శర్మ, హర్ష పాల్గొన్నారు.

## 'బీఆర్ఎస్ వెన్నంటే ప్రజలు'

మాట్లాడుతున్న ఎంపీపీ రఘు, బీఆర్ఎస్ నాయకులు

నస్రుల్లాబాద్ మార్చి 8 : బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా కొన్నిశక్తులు పాల్పడుతున్నాయని, కానీ ప్రజలు పార్టీ వెన్నంటే ఉన్నారని ఎంపీపీ రఘు అన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూర్ మండలంలో ఇటీవల బీఆర్ఎస్ పార్టీలో పదేండ్ల కాలంలో అధికారాన్ని చేపట్టి, వివిధ పదవులు అనుభవించి, సంక్షమ పథకాలు పొందిన వ్యక్తులు బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అలాంటి వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని అధిష్టానం సూచన మేరకు బీర్కూర్ మండల కమిటీకి సూచించారని ఎంపీపీ తెలిపారు. పార్టీకి నష్టం చేసేలా ప్రయత్నం చేస్తున్న వారిని బీఆర్ఎస్ పార్టీ నుంచి తొలగించాలని తెలిపారు. ప్రజల ఓట్లతో గెలుపొందిన వ్యక్తులు పార్టీకి అన్యాయం చేస్తున్నారని అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజు, బీర్కూర్ ఎంపీటీసీ సందీప్, యూత్ అధ్యక్షుడు శశికాంత్, నాయకులు ఆవారి గంగారాం, మన్నాన్, నర్సింహులు, గంగరాజులు, వీరేశం, సాయికుమార్, బస్వరాజు, లాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గున్కుల్‌లో హైమాస్ట్ లైట్లు ప్రారంభం

నిజాంసాగర్, మార్చి 8: మహ్మద్‌నగర్ మండలంలోని గున్కుల్ గ్రామంలో జడ్పీ నిధులతో ఏర్పాటుచేసిన హైమాస్ట్ లైట్లను స్థానిక నాయకులు శుక్రవారం ప్రారంభించారు. నిధులను మంజూరు చేసిన జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభకు కృతజ్ఞతలు తెలిపారు.